RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
QUICK TODAY
గురువారం 12 మార్చి 2026
quicktodaynews.com


## పుట్టినరోజు కేకు వద్దు
# గులాబీ మొక్క ముద్దు

**గులాబీ మొక్క నాటి పుట్టినరోజు**

**జరుపుకున్న చిన్నారి మన్హా ఉల్ జియా**



**జనగామ, మార్చి 11 (క్విక్ టుడే న్యూస్):**
నేడు స్ప్రింగ్ వ్యాలీ గ్లోబల్ స్కూల్ విద్యార్థిని, అయిన మన్హా ఉల్ జియా పుట్టినరోజు సందర్భంగా ఆమె పాఠశాల మేనేజ్‌మెంట్/కరస్పాండెంట్ కి ఒక గులాబీ మొక్కను బహుమతిగా అందజేశారు ఈ చిన్నారి ఆలోచనను మరియు పర్యావరణం పట్ల ఆమెకు ఉన్న మక్కువను పాఠశాల యాజమాన్యం అభినందించింది. మన్హా ఉల్ జియాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూఆమె భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని మేనేజ్‌మెంట్ ఆకాంక్షించిందిమరియు విద్యార్థులు ఎవరైనా సరే పుట్టినరోజు ఒక మొక్క నాటి జరుపుకోవాలని యాజమాన్యం తెలియజేశారు

## పెంచిన వంట గ్యాస్ ధరల్ని తగ్గించి
## ప్రజలపై భారాన్ని మోపడం మానుకోవాలి

**పందిళ్ళ కళ్యాణి ఐద్వ మహిళా**

**సంఘం జనగామ పట్టణ అధ్యక్షులు**






**జనగామ, మార్చి 11 (క్విక్ టుడే న్యూస్):**
జనగామ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బాణాపురం నెహ్రూ పార్క్ సెంటర్లో బుధవారం పెంచిన వంట గ్యాస్ ధరలు తగ్గించాలని నిరసన కార్యక్రమం చేయడం జరిగింది అనంతరం జరిగిన కార్యక్రమానికి ఐద్వా పట్టణ కమిటీ సభ్యులు పాముకుంట్ల రేణుక అధ్యక్షత జరిగిన కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం సందర్భంగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రధానమంత్రి మోడీ మహిళలకు మర్చిపోలేని గొప్ప బహుమతిని ఇచ్చాడన్నారు అమెరికా ఇజ్రాయిల్ దేశాలు ఇరాన్ పై దాడులు చేసిన నోరు విప్పని ప్రధానమంత్రి మోడీ దేశాల మధ్య యుద్ధాలు జరిగిన మన దేశానికి ఇబ్బంది లేదని చమురు నిల్వలు ఉన్నాయని భారతీయులు ఆందోళన చెందొద్దని గప్పాలు పలికిన మోడీ రెండు రోజులు గడవక ముందే మహిళా దినోత్సవం రోజు మహిళలకు కానుకగా వంట గ్యాస్ సిలిండర్ ధర పెంచిందన్నారు మహిళలలు మహారాణులు అంటూ ఆకాశానికి ఎత్తేస్తూ మహిళల నెత్తిన సిలిండర్ బండతో బాధేడన్నారు ఇప్పటికే సిలిండర్ ధర 950 రూపాయలు పెట్టి కొనలేక పేద మధ్యతరగతి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు గ్యాస్ సబ్సిడీ ఇస్తామని రెండు మూడు నెలలు కూడా సబ్సిడీ బ్యాంకులో ప్రభుత్వం వేయలేద లేదన్నారు మళ్లీ గృహ సిలిండర్ పై 60 రూపాయలు 115 రూపాయలు పెంచి పేద మధ్యతరగతి ప్రజలపై అధిక భారాలు మోపింద నీ నిత్యవసర సరుకుల ధరలు పెరిగి పనులు లేక సరుకులు కొనలేక అర్ధాకలితో ప్రజలు అవస్థలు పడుతుంటే బిజెపి ప్రభుత్వం మోడీ పెనం మీద నుండి పోయిలో కి నెట్టి వేసిందన్నారునిత్యాసర సరుకులు తగ్గించాలని ఆందోళన చేస్తుంటే మోడీ ప్రభుత్వం పొయ్యి కింద మంటలు పెట్టి మహిళలపై భారాలు మోపింది వెంటనే పెంచిన వంట గ్యాస్ ధరల్ని తగ్గించాలని డిమాండ్ చేశారు లేనిచో బిజెపి ప్రభుత్వానికి మహిళలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఐక్య మహిళా సంఘం పట్టణ కమిటీ సభ్యులు పాము కుంట్ల రేణుక బండి సిద్ధమ్మ ఉమా గుగ్గిళ్ళ పద్మ అర్చన జ్యోతి అపర్ణ అందాలు సుదర్శన్ గుండె రేణుక జంగిటి పద్మ వీరమ్మ ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు

## లక్ష్యం దిశగా పదవ తరగతి
## విద్యార్థులకు అండగా నిలిచిన చెరుకుపల్లి శివరాణి

**మాడుగులపల్లి,11మార్చి (క్విక్ టుడే )**



మాడుగులపల్లి మండలంలోని చెరువుపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు గ్రామ పదవ వార్డు మెంబర్ చెరుకుపల్లి శివరాణి రాజు ఆధ్వర్యంలో పరీక్ష రాయబోతున్న 10 మంది విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు,పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి జీవితాన్ని మలుపు తిప్పే పరీక్ష అని శ్రద్ధగా చదువుకొని మంచిగా పరీక్షలు రాయాలని వత్తిడి లేకుండా చదువుకుని ఆహ్లాదకర వాతావరణంలో ఒత్తిడి లేకుండా జీవితంలో ఎదగాలని విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రభుదాస్,ఉపాధ్యాయులు వేణుగోపాలస్వామి,సోమ య్య,వెంకటయ్య, వెంకటేశ్వర్లు,రాజయ్య ,భిక్షం మమత,సలీం పాష,జానీ పాష,తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి గిరిజనులకు అండగా ఉంటాం..

**మండల అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు.**

**పినపాక ఆర్ సీ మార్చి 11, (క్విక్ టు డే న్యూస్).**
మణుగూరు మండలంలో గల కట్టు మల్లారం గ్రామ పంచాయతీ పరిధిలో పేద గిరిజనులకు బీఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆ పార్టీ మండల ఆధ్యక్షుడు కర్రి నాగేశ్వరరావు అన్నారు. పోడుభూమి రైతుల విషయంలో ఎవరైనా కలగజేసుకొని ఇబ్బందులు కలిగించాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు.తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి పేద గిరిజనులకు పట్టాలిచ్చి అన్ని రకాలుగా ఆదుకున్నది ప్రతి ఒక్కరికీ తెలుసన్నారు. అయితే కొందరు కావాలని అమాయక గిరిజన కుటుంబాలలో పోడుభూముల పట్టాల పేరుతో గొడవలు సృష్టించి అబ్బం గడుపుకోవాలని చూస్తున్నారన్నారు. ఎవరైనా అమాయకులైన పేద గిరిజనులకు సహాయం చేయాలని ఉంటే, చేతనైతే పట్టాలు రానటువంటి గిరిజనులకు



పట్టాలిప్పించాలన్నారు. అంతేగాని తప్ప ఏదైనా వారికి ఉన్నటువంటి 10 కుంలు 20 ల భూముల విషయాలలో తలదూర్చి గందరగోళాన్ని సృష్టించి వారి జీవితాలను అయోమయంలో పడేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. కట్టు మల్లారం పొడుభూమి సాగుదారులకు ఎప్పుడు మణుగూరు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇలాంటి వింత పోకడలు పోయే వారికి రానున్న రోజుల్లో కాలమే గట్టిగా సమాధానం చెబుతుంది అన్నారు..

## రైతు భరోసా నిధులు
# వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలి

**తెలంగాణ రైతు సంఘం**

**జనగామ జిల్లా ప్రధాన**

**కార్యదర్శి భూక్య చందు**

**నాయక్**

**జనగామ, మార్చి 11 (క్విక్ టుడే న్యూస్):**
రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని మోసం చేస్తోందని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు నాయక్ తీవ్రంగా విమర్శించారు, జనగామ లో నిర్వహించిన తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం లో జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య అధ్యక్షతన ప్రజా సంఘాల కార్యాలయం జరిగింది.
ఈ సందర్భంగా భూక్యా చందు నాయక్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రైతులకు భారీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు రైతులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. రైతులకు ఇవ్వాల్సిన రైతు భరోసా నిధులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయకుండా ఆలస్యం



చేయడం రైతులపై జరుగుతున్న అన్యాయం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల కష్టార్జిత డబ్బులను రాజకీయ ప్రయోజనాల కోసం మళ్లించే ప్రయత్నాలు జరుగుతున్నాయని తీవ్రంగా ఆరోపించారు.జిల్లాలో రైతులు పెద్ద ఎత్తున సాగు చేసిన మొక్కజొన్న పంటకు ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అని అన్నారు. వెంటనే ఐకేపీ ద్వారా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతుల పంటను మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రైతులు దళారుల చేతిలో దోపిడీకి గురయ్యే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు.అలాగే దేవాదుల ప్రాజెక్టు ద్వారా రిజర్వాయర్లు, చెరువులు, కుంటలకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఇప్పటికే భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో బోరు బావులు ఎండిపోయి పంటలు నాశనం అవుతున్నాయని, రైతులు తీవ్ర నష్టాల్లో కూరుకుపోయారని తెలిపారు. పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులకు వెంటనే పూర్తి నష్టపరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోకపోతే తెలంగాణ రైతు సంఘం పోరాటాలను మరింత తీవ్రతరం చేస్తుందని హెచ్చరిస్తూ మార్చి 23, 24 తేదీలలో జిల్లా వ్యాప్తంగా అన్ని తహసిల్దార్ కార్యాలయాల ఎదుట నిర్వహించే ధర్నాలను రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ప్రధాన డిమాండ్లురైతు భరోసా నిధులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలిజిల్లాలో వెంటనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలిఐకేపీ కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలిదేవాదుల ప్రాజెక్టు ద్వారా చెరువులు, కుంటలకు సాగునీరు అందించాలిపంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులకు పూర్తి నష్టపరిహారం ఇవ్వాలిఈ సమావేశంలో సంఘం నాయకులు మాచర్ల సారయ్య, రామావత్ మీట్యా నాయక్, బెల్లంకొండ వెంకటేష్, మంగ బీరయ్య, నక్క యాకయ్య, బచ్చు శ్రీలత, గండి అంజయ్య, మంద చంద్రమౌళి, మోకు భవాని, ఎడబోయిన రవీందర్ రెడ్డి, లింగబోయిన కుమారస్వామి, పయ్యాముల బిక్షపతి, బోడ రాములు, ఇరుగు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మస్జిద్ కమిటీని
# ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు

**తొర్రూరు మార్చి 11(క్విక్ టుడే న్యూస్)**
మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణంలోని స్థానిక తొర్రూర్ జమా మస్జిద్ కమిటీని తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు ప్రకటించింది.
కమిటీ అధ్యక్షుడిగా మహమ్మద్ అబ్దుల్ అలీమ్, ఉపాధ్యక్షులుగా మహమ్మద్ మౌలానా పాషా, మహమ్మద్ షబ్బీర్ అలీ, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ అమీర్, కోశాధికారిగా మహమ్మద్ గౌస్ మైనోద్దీన్ నియమితుల య్యారు.కమిటీ సభ్యులుగా మహమ్మద్ యాకూబ్ పాషా,ఎస్‌డీ చాంద్ పాషా,మహ మ్మద్ అబ్దుల్ గని, మహమ్మద్ ఎజాజ్,మహమ్మద్ అమీనుల్ ఇస్లాం,మహ మ్మద్ సలామ్ పాషాలను ప్రకటించినట్లు తెలిపారు.నియామక పత్రాన్ని మహబూబాబా ద్ జిల్లా వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ నజీముద్దీన్ చేతుల మీదుగా స్వీకరించారు.ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అలీమ్, ఉపాధ్యక్షుడు మౌలానా పాషా, ప్రధాన కార్యదర్శి అమీర్‌లు సంయుక్తంగా మాట్లాడుతూ.. తొర్రూర్ జమా మస్జిద్ కమిటీని ప్రకటించిన వక్ఫ్ బోర్డు చైర్మన్, సీఈవోతో పాటు జిల్లా వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ నజీముద్దీన్‌కు కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.మస్జిద్ అభివృద్ధి కోసం తమ వంతు సహకారం అందిస్తామని,జమా మస్జిద్‌కు సంబంధించిన వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. పట్టణం, మండలంలోని ముస్లిం సోదరుల సంక్షేమం కోసం స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సహకారంతో కృషి చేస్తామని పేర్కొన్నారు.అలాగే కమిటీ ఏర్పాటుకు




సహకరించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు అనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు.ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆర్టీసీ డ్రైవర్ షేక్ యాకూబ్ పాషా కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.అతని కుటుంబానికి కమిటీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.

## హరిజన కాలనీ నిర్మల ప్రాథమిక
# పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

**జనగామ, మార్చి 11 (క్విక్ టుడే న్యూస్):**
నిర్మల గ్రామంలోని ప్రాథమిక పాఠశాల హరిజన కాలినీ లో సపరిపాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పిల్లలు అందరూ ఉత్సాహంగా ఉపాధ్యాయుల వలె వేషధారణ వేసుకొచ్చి ఒక్కరోజు ఉపాధ్యాయులుగా మారిపోయారు.. డీఈవోగా హర్షవర్ధన్, ఎంఈఓ గా వైష్ణవి, ప్రధానోపాధ్యాయులుగా చారుశీలలు వ్యవహరించారు.. అలాగే పాఠశాలలోని అంగన్వాడి పిల్లలు కూడా అంగన్వాడీ టీచర్ గా, సిడిపిఓ గా, సూపర్వైజర్ గా, డి డబ్ల్యు ఓ గా, ఆశా వర్కర్ గా, డాక్టర్ గా, కలెక్టర్ గా వ్యవహరించారు... అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివగారి కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఒక్క రోజు ఉపాధ్యాయులుగా పిల్లలందరూ ఉత్సాహంగా పాల్గొన్నారనీ, భవిష్యత్తులో కూడా పిల్లలందరూ తాము కోరుకున్న రంగాలలో ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు,అనంతరం





విద్యార్థులందరికీ బహుమతులు అందజేశారు. ఈ సమావేశంలో ఎ,ఎ, పీ,సి చైర్మన్ బింగి చంద్రకళ , అంగన్వాడి టీచర్లు నల్ల నిర్మల, రాజోజు లక్ష్మీ , నల్ల విజయ, నల్ల మల్లమ్మ, మేడ ప్రవళిక మరియు విద్యార్థుల తల్లిదండ్రులు మేడ రమ,నల్ల కావ్య, మొహమ్మద్ సుల్తానా, గౌరగళ్ళ శారద, నల్ల కావ్య,జ్యోతి తదితరులు పాల్గొన్నారు

RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
QUICK TODAY
గురువారం 12 మార్చి 2026
quicktodaynews.com


## చెరువుగట్టులో ప్రజా పాలనా - ప్రగతి ప్రణాళిక



**నార్కట్ పల్లి,మార్చి 11(క్విక్ టుడే న్యూస్) :**
99 రోజుల కార్యక్రమంలో భాగంగా పారిశుద్య వారోత్సవాల సందర్భంగా బుధవారం నాడు గ్రామంలో ఉన్న వాటర్ ట్యాంక్లను పారిశుద్ధ కార్మికులచే శుభ్రం చేయించిన సర్పంచ్ నేతకానీ కృష్ణయ్య,ఉప సర్పంచ్ ఆమనగంటి జలంధర్ రెడ్డి ,పాలకవర్గం సభ్యులు, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు,ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు వారాల రమేష్, మల్ల శంకర్,రేగట్టే వెంకన్న రెడ్డి,గ్రామ పంచాయతీ కార్యదర్శి నన్నూరు రవీందర్ రెడ్డి,సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పల్లగుట్ట ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు






**జనగామ, మార్చి 11 (క్విక్ టుడే న్యూస్):**
పల్లగుట్ట ఉన్నత పాఠశాల లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు రాబోయే పదవ తరగతి పరీక్షలకు హాజరు కాబోతున్న విద్యార్థులకు వీడ్కోలు సమావేశం పాఠశాల ప్రధానో ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. రాబోయే పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని పరీక్షలు మంచి నమ్మకంతో రాయాలని కష్టపడితేనే విజయం సాధించగలమని ఉపాధ్యాయులు మరియు కరాటే మాస్టర్ రవి విద్యార్థులకు సూచనలు ఇవ్వడంతోపాటు పరీక్షల భయాన్ని పోగొట్టి శుభాశీస్సులు తెలియజేయడం జరిగింది.ద

## ఎంజీ యూనివర్సిటీలో బీటెక్ విద్యార్థుల ఆందోళన...



**నార్కట్ పల్లి, మార్చి 11( క్విక్ టుడే న్యూస్ ):**
మహాత్మా గాంధీ యూనివర్సిటీలో బీటెక్ విద్యార్థులు ఆందోళనకు దిగారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు కంటే అధిక మొత్తాన్ని వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ విద్యార్థులు రిజిస్ట్రార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఫీజులు అదనంగా 5000 ఎందుకు తీసుకుంటున్నారో స్పష్టమైన సమాధానం ఇవ్వాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.ఈ విషయంపై అధికారులను ప్రశ్నించగా సరైన సమాధానం ఇవ్వకుండా పొంతనలేని సమాధానాలు చెబుతున్నారని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యకు వెంటనే పరిష్కారం చూపాలని, అదనంగా వసూలు చేసిన ఫీజులను రద్దు చేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.

## రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**పెబ్బేర్, మార్చి11 (క్విక్ టుడే న్యూస్):**
ఇటీవల వనపర్తి లో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో మోడల్ స్కూల్ పెబ్బేర్ విద్యార్థు లు పాల్గొని గోల్డ్ మెడల్స్ ను సాధించడం జరిగింది. ఈరోజు ఉదయం ప్రార్థన సమయంలో వీరికి ప్రిన్సిపాల్ డాక్టర్ తూర్పింటి నరేశ్ కుమార్, ఉపాధ్యాయ బృందం మెడల్స్ మరియు సర్టిఫికెట్స్ ట్రోఫీ అందజేసి అభినందించారు. 6 వ తరగతి నుండి నందిని, త్రివేణి, సంధ్య, నిశిత, స్రవంతి, మీనాక్షి, వైష్ణవి, మౌనిక 7 వ తరగతి నుండి వి.పవిత్ర, టి.పవిత్ర, హేమశ్రీ, హర్షవర్ధిని, రిజ్వా నా బేగం పాల్గొన్నారు.

## ఘనంగా సర్పంచ్ లక్ష్మీదేవి చంద్రాయుడు జన్మదిన వేడుకలు



**శ్రీ సత్యసాయి జిల్లా (ముదిగుబ్బ), మార్చి 11, (క్విక్ టుడే న్యూస్) :**
ముదిగుబ్బ మేజర్ పంచాయతీ సర్పంచ్ లక్ష్మీదేవి చంద్రాయుడు జన్మదిన వేడుకలు బుధవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్ంచ్ దంపతులు కేక్ కోసారు. అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు, గ్రామస్తులు సర్పంచ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మంజుల, పంచాయతీ అభివృద్ధి అధికారి నారాయణ స్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

# మారుమూల గిరి గ్రామాల్లో క్షయ వ్యాధి గుర్తింపు

### హ్యాండ్‌హెల్డ్ ఛాతీ ఎక్స్‌రే యంత్రంతో ప్రత్యేక వైద్య శిబిరాలు

**విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో. (క్విక్ టుడే న్యూస్):**
అనకాపల్లి సీలేరు, మార్చి 11: అల్లూరి సీతారామరాజు జిల్లాలో మారుమూల గిరిజన గ్రామాల్లో క్షయ వ్యాధి (టీబీ)ను త్వరగా గుర్తించేందుకు హ్యాండ్‌హెల్డ్ ఛాతీ ఎక్స్‌రే యంత్రంతో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. బుధవారం గూడెం కొత్త వీధి మండలం సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.



జిల్లా వైద్యాధికారి, జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి డాక్టర్ డి. కృష్ణమూర్తి నాయక్ ఆదేశాల మేరకు "టి.బి. ముక్త్ భారత్ అభియాన్ 2.0"లో భాగంగా 100 రోజుల ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. ఈ కార్యక్రమం ద్వారా మారుమూల ప్రాంతాల్లోని ప్రజలకు దగ్గరలోనే ఛాతీ ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించి టి.బి. లక్షణాలు ఉన్న వారిని ముందుగానే గుర్తించి చికిత్స అందించే చర్యలు చేపడుతున్నారు. సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని రెండు సచివాలయాల్లో ఈ కార్యక్రమం జరుగుతోంది. బుధవారం సీలేరు సచివాలయంలో, గురువారం దుప్పులవాడ సచివాలయంలో పరీక్షలు నిర్వహించనున్నారు. అదేవిధంగా ధారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో మార్చి 16న ధారకొండలో, మార్చి 17న గుమ్మిరేవుల సచివాలయంలో హ్యాండ్‌హెల్డ్ ఎక్స్‌రే యంత్రంతో ఛాతీ పరీక్షలు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఊపిరితిత్తులకు సోకే టి.బి. వ్యాధిని గుర్తించి రోగులకు తక్షణ చికిత్స అందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ముఖ్యంగా 60 సంవత్సరాల పైబడినవారు, డయాబెటిస్ బాధితులు, ధూమపానం చేసే వారు, మద్యపానం చేసే వారు, బాడీ మాస్ ఇండెక్స్ 18 కంటే తక్కువగా ఉన్న వారు, గత ఐదు సంవత్సరాల్లో టి.బి. చికిత్స పొందినవారు, అలాగే గత రెండు సంవత్సరాల్లో టి.బి. రోగులతో సన్నిహితంగా ఉన్న వ్యక్తులు ఈ




పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచించారు. బుధవారం సీలేరు సచివాలయంలో నిర్వహించిన శిబిరంలో మొత్తం 128 మందికి ఛాతీ ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ పసుపులేటి నారాయణరావు, సీలేరు ప్రభుత్వ హోమియో వైద్యాధికారిణి డాక్టర్ బి. సృజనరాయ్, గూడెం కొత్తవీధి మండలం సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ గంట అశోక్ కుమార్, హెల్త్ సూపర్వైజర్ ఎన్. త్రినాథ్, సీనియర్ టి.బి. ల్యాబ్ సూపర్వైజర్ అగ్రహారపు వేమ అచ్యుత వెంకటరావు, హెల్త్ అసిస్టెంట్ పి. రాజబాబు, ల్యాబ్ టెక్నీషియన్ వి. శివ, స్టాఫ్ నర్స్ వి. హైమా మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెబ్బేర్ మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు బహుమతులు ప్రదానం

### ప్రిన్సిపాల్ డాక్టర్ తూర్పింటి నరేశ్ కుమార్

**వనపర్తి, మార్చి 11(నవభూమి ప్రతినిధి):**
తెలంగాణ ఆదర్శ పాఠశాల, జూనియర్ కాలేజ్ పెబ్బేరు నందు ఫిబ్రవరి 28న నేషనల్ సైన్స్ డే సందర్భంగా విద్యార్థులకు కాంపిటీటివ్ ఈవెంట్స్ నిర్వహించారు. అందులో భాగంగా క్విజ్ పోటీల్లో చింతకుంట యశ్వంత్ మనీష్ లు,డ్రాయింగ్ కాంపిటీషన్లో నయనిక, హేమశ్రీ వైష్ణవి, రంగోలి పోటీల్లో కావ్య దీక్షిత స్రవంతి మీనాక్షి, వ్యాసరచన పోటీల్లో రితిక, ఏకాంబరి కార్తీక్, యానాద్వైత్ మంచి ప్రతిభ కనబరిచారు. అదేవిధంగా అదేవిధంగా సైన్స్ ఎగ్జిబిట్ ప్రదర్శనలో భాగంగా ధనుష్ అక్షిత్, గీతాన్విత, అమృత, నిఖిల్ లు బహుమతులను అందుకున్నారు. ఈ బహుమతుల ప్రధాన కార్యక్రమంలో





ప్రిన్సిపాల్ డాక్టర్ తూర్పింటి నరేశ్ కుమార్, సైన్స్ అధ్యాపకులు చిన్న గోపాల్, ఫకీరయ్య, వేణు, హేమలత, స్వాతి, అధ్యాపకులు చిన్నయ్య, డాక్టర్ సి డి బుచ్చయ్య, విజయలక్ష్మి, అబ్దుల్ మోసిన్, మంగమ్మ, గంగాధర్, రమేష్, నర్సింహులు, సుమిత్ర, రవికుమార్, నాగమణి, ఖదీర్, హాఫీజ్, అంజనీ దేవి, సాహిత్య పిడి కమలాకర్, మంజునాథ్ లు పాల్గొన్నారు.

# విద్య ద్వారానే విద్యార్థుల నైతిక అభివృద్ధి సాధ్యం

### పీజీ హెచ్ యం శ్రీనుబాబు


**తొర్రూరు మార్చి 11(క్విక్ టుడే న్యూస్)**
ప్రతి విద్యార్థి కేవలం విద్య ద్వారానే నైతిక అభివృద్ధి సాధించగలడని శ్రీనుబాబు తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధమై జిల్లా,మండల స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.2025--26 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదవ తరగతి విద్యార్థులకు తొమ్మిదవ తరగతి విద్యార్థులు ఇచ్చిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు శ్రీనుబాబు మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మంచి ఫలితాలు సాధించాలని సూచించారు.విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగి ఉన్నత శిఖరాలను అధిరోహించి తమ కుటుంబాలకు అండగా నిలవాలని కోరారు.అలాగే జాతీయ,అంతర్జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో కూడా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొని ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ సెక్రటరీ జె.వి.రామ్,ఉపాధ్యాయులు అనంతరెడ్డి,




వసుంధర్, హెచ్. హారిక, ఎస్.డి.రుక్కుముద్ది, కుమారస్వామి,విద్యార్థినులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జిలపై డివైడర్ ఏర్పాటు చేయాలి

### కలెక్టర్ కి వినతిపత్రం అందజేసిన బీఎస్పీ జిల్లా కమిటీ



**జనగామ, మార్చి 11 (క్విక్ టుడే న్యూస్):**
జనగామ పట్టణం నుండి సిద్ధిపేటకు వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న బ్రిడ్జి పై వాహన రాకపోకలు ఎక్కువగా ఉండటం వలన ఈ బ్రిడ్జి పై సెంటర్ డివైడర్ లేకపోవడం వల్ల వాహనాలు ఎదురెదురుగా వేగంగా రావడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని బహుజన్ సమాజ్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు మడిపడిగ చంద్రశేఖర్ అన్నారు.అందువల్ల ప్రజల భద్రత దృష్ట్యా ఆ బ్రిడ్జి పై చిన్న కాంక్రీట్ లేదా ఐరన్ రైలింగ్ సెంటర్ డివైడర్ ఏర్పాటు చేయవలని,అదేవిధంగా జనగామ నుండి సూర్యాపేటకు వెళ్లే రహదారిలో నెల్లుట్ల గ్రామ పరిధిలో ఉన్న బ్రిడ్జి పై కూడా సెంటర్ డివైడర్, బైపాస్ నుండి వచ్చే వాహనాలకు యూ టర్న్ బోర్డు లు ఏర్పాటు చేసి ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవల్సిందిగా కోరారు.అలాగే జనగామ నుండి సిద్దిపేటకు వెళ్లే రహదారిపై,చంపకిల్స్ హాస్పిటల్ దాటిన తరువాత ప్రారంభమైన రోడ్డు పనులు ఇంకా పూర్తికాలేదు. ఈ కారణంగా వాహనదారులు మరియు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు,అక్కడ వాహనాలు వెళ్లే సమయంలో దుమ్ము ఎక్కువ వస్తుందడం వలన ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదం జరిగే అవకాశం ఉంటుంది.కావున పై విషయాలను దృష్టిలో ఉంచుకొని త్వరగా పనులు పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మబ్బు ఉదయ్, జిల్లా కార్యదర్శి చిలుముల అర్జున్, జిల్లా మహిళా కన్వీనర్ తాండ్ర లావణ్య, జనగామ నియోజకవర్గ ఇంచార్జ్ భాషపాక రాజేశ్వరి,జనగామ నియోజకవర్గ అధ్యక్షులు గందమాల నవనీత నాయకులు తాండ్ర సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మికంగా తనిఖీ చేసిన జనగామ అదనపు కలెక్టర్

### మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గర్ల్స్ డిగ్రీ కాలేజీల తనిఖీ

**జనగామ, మార్చి 11 (క్విక్ టుడే న్యూస్):**
జనగామ జిల్లా అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్ బుధవారం జనగామ లోని తెలంగాణ మైనారిటీ రెసిడెనిషియల్ స్కూల్, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెనిషియల్ (గర్ల్స ) డిగ్రీ కాలేజీ లను ఆకస్మికంగా తనిఖీ చేసారుఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కిచెన్ , స్టాక్ రిజిస్టర్లు (రైస్ , ఆయిల్, పప్పు తదితర సరుకులు, స్టాఫ్ అటెండన్స్ రిజిస్టర్ లను పరిశీలించారు పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రం గా పెట్టుకోవాలని నాణ్యమైన సరుకులనే భోజన తయారీ కి వినియోగించాలని..ప్రిన్సిపాల్, వార్డెన్స్ కి అదనపు కలెక్టర్ తెలిపారు



